మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA






సోమవారం MONDAY 30.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 125 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

సోమవారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 5-46. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 10-23 వరకు. నక్షత్రం: కృత్తిక తెల్లవారుజామున 4-10 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-22 నుంచి సాయంత్రం 5-25 వరకు. రాహుకాలం: ఉదయం 7-40 నుంచి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-08 వరకు. అమృతకాలం: రాత్రి 1-41 నుంచి రాత్రి 3-14 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కాంగ్రెస్‌కు నాగం గుడ్‌బై

## ఎర్రశేఖర్ కూడా.. బీజేపీకి చంద్రశేఖర్ రాంరాం.. ముదిరాజ్ నేతలిద్దరూ బీఆర్‌ఎస్‌లోకి







నమ్ముకున్న పార్టీ అన్యాయం చేస్తే ఆవేదన చెందుతున్న నాయకులకు బీఆర్‌ఎస్ ఓ భరోసాగా కనిపిస్తున్నది. ధనబలం ఉన్నవారికే కాంగ్రెస్ టికెట్లు ఇవ్వడంతో ప్రజాబలం ఉన్న నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆదివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ముదిరాజ్ నేతలు ఎర్ర శేఖర్, చంద్రశేఖర్ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

› 3

# బీఆర్‌ఎస్ జైత్రయాత్ర




› 5 అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీదే గెలుపు

- ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా
- 67 సీట్లతో బీఆర్‌ఎస్ విజయదుందుభి
- కాంగ్రెస్, బీజేపీకి రెండు, మూడు స్థానాలు
- ఈఐఎన్‌టీవీ ఒపీనియన్‌లో పోల్ వెల్లడి
- ప్రముఖ జర్నలిస్ట్ సర్వేలోనూ 67 సీట్లు






# లొల్లి ముదిరింది..

నేడు కాంగ్రెస్ ప్రచారం రద్దు

# యాత్ర ఆగింది

తెలంగాణలో ఏం నడుస్తున్నది?
కాంగ్రెస్‌లో చీలికలు..
బీజేపీలో లుకలుకలు..
బీఆర్‌ఎస్‌లో చేరికలు..

ఓ వైపు బీఆర్‌ఎస్ రెండోదశ ప్రచారాన్నీ పూర్తిచేయబోతుంటే కాంగ్రెస్, బీజేపీలు ఇంకా అభ్యర్థుల ఖరారు దగ్గరే ఆగిపోయాయి. కాంగ్రెస్ తొలి జాబితాతో అసంతృప్త సెగ మొదలవగా, రెండో జాబితాతో నిరసనజ్వాలలు మిన్నంటాయి. టికెట్ అమ్మకాల రచ్చ, రెబల్ నేతల హెచ్చరికలు, వరుస రాజీనామాల లొల్లితో ఏఐసీసీ నేతల ఎన్నికల ప్రచారయాత్రకు మధ్యలోనే బ్రేక్‌పడింది.

## ఖర్గే పర్యటన కూడా రద్దు.. అసంతృప్త నేతలకు ముఖం చూపించలేకే!

- ప్రతి జిల్లాలోనూ కాంగ్రెస్ టికెట్ల అమ్మకాల రచ్చ
- పెట్రోల్ పోసుకొని ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నం
- వరుసగా రాజీనామా చేస్తున్న కీలక నాయకులు
- కర్ణాటక నుంచి వచ్చి కాంగ్రెస్ కొంపముంచిన డీకే
- 5 గంటల కరెంటు ప్రకటనతో పార్టీలో ఆగమాగం

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): టికెట్ల అమ్మకాల లొల్లి, అంతర్గత కుమ్ములాటలతో ఆగమాగం అవుతున్న కాంగ్రెస్ చివరికి ప్రజలకు ముఖం చూపించలేక బస్సుయాత్రను కూడా రద్దు చేసుకున్నది. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ దాకా.. మహబూబ్‌నగర్ నుంచి ఖమ్మం దాకా కాంగ్రెస్‌లో నిరసన జ్వాలలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. టికెట్లు అమ్ముకున్నారంటూ మెజార్టీ నియోజకవర్గాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో రెండుమూడు వర్గాలుగా నేతలు విడిపోయి వేరు కుంపట్లు పెట్టుకున్నారు. ఈ చిచ్చు కాంగ్రెస్‌ను దహించి వేస్తున్నది. చివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన బస్సుయాత్రను రద్దు చేసుకున్నది. సోమవారం

› IIవ పేజీలో








## ఏపీలో ఘోర రైలు ప్రమాదం

8 మంది మృతి.. 20 మందికి గాయాలు

- ప్యాసింజర్ రైలును ఢీకొన్న ఎక్స్‌ప్రెస్ › 8
- విజయనగరం జిల్లా కంటకాపల్లిలో దుర్ఘటన
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

## కేరళలో పేలుళ్ల కలకలం

ఇద్దరు మృతి

51 మందికి గాయాలు

- కలమస్సేరి క్రిస్టియన్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు వరుస పేలుళ్లు
- విషమంగా ఆరుగురి పరిస్థితి
- ఉగ్ర కోణంలోనూ దర్యాప్తు: డీజీపీ
- పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు › 8




రెండు రోజుల్లో తేల్చకపోతే ఒంటరి పోరు

మిర్యాలగూడ, వైరా మాకు ఇవ్వాల్సిందే › II

కాంగ్రెస్ నాయకత్వానికి తేల్చిచెప్పిన సీపీఎం


